www.prajasakti.com

ప్రజాశక్తి

శుక్రవారం 24 జనవరి 2025 | 5 | తూర్పుగోదావరి

జెఇఇ మెయిన్స్‌కు 1,752 మంది హాజరు

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

జెఇఇ మెయిన్స్ -2025 పరీక్షకు గురువారం 1,752 మంది హాజరయ్యారని కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు. ఐఒన్ డిజిటల్ జోన్ ఐడిఇజడ్ లూథర్‌గిరి, రాజీవ్ గాంధీ గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్‌లో రెండో రోజు పరీక్ష ప్రశాంతంగా పూర్తయ్యిందన్నారు. ఉదయం 886 మందికి 878 మంది హాజరు కాగా ఎనిమిది మంది గైర్హాజరయ్యారన్నారు. మధ్యాహ్నం జరిగిన పరీక్షలకి 884 మందికి 874 మంది హాజరయ్యారని, 10 మంది గైర్హాజరయ్యారని తెలిపారు. ఐదుగురు విభిన్న ప్రతిభావంతులకు గాను 4 పరీక్షకు హాజరయ్యారని తెలిపారు. పరీక్ష కేంద్రంలోకి ఏటువంటి ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వస్తువులను అనుమతించలేదన్నారు. పరీక్షా కేంద్రం ఆవరణలో 144 సెక్షన్ అమలులో ఉంటుందన్నారు. శుక్రవారం షిఫ్ట్-1కు 885 మంది, షిఫ్ట్-2కి 886 మంది విద్యార్థులు హాజరు కానున్నట్లు తెలిపారు.

నత్తనడకన నమామి గోదావరి

పాలకుల నిర్లక్ష్యంతో పెరుగుతున్న కాలుష్యం

అందుబాటులోకి రాని మురుగునీటి శుద్ధి కేంద్రం

నేరుగా నది జలాల్లో కలుస్తున్న మురుగు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

కాలుష్య కోరల్లో చిక్కుకున్న గోదావరి ప్రక్షాళన పేరుతో పాలక ప్రభుత్వాలు చేస్తున్న ప్రకటనల్లో చిత్తశుద్ధి లోపించింది. గత ప్రభుత్వ హయాంలో తలపెట్టిన 'నమామి గోదావరి' ప్రాజెక్టు నత్తనడకన సాగుతోంది. త్వరలో గోదావరి పుష్కరాలు నిర్వహించబోతున్న విషయం విదితమే. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల నుంచి యాత్రికులు తరలిరానున్నారు. పుష్కరాల నిర్వహణకు అధికార యంత్రాంగం ఇప్పటికే ప్రణాళికలు రూపొందించింది. అయితే కీలక మైన గోదావరి నది స్వచ్ఛతపై శ్రద్ధ కొరవడింది. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం నగరంలో 4.50 లక్షల మంది జనాభా ఉన్నారు. ప్రతి రోజూ 60 ఎంఎల్‌డి మురుగునీరు విడుదలవుతోందని అధికారిక గణాంకాలు చెబుతున్నాయి. ఈ నీటిలో కేవలం 30 ఎంఎల్‌డి మాత్రమే శుద్ధి

అవుతుంది. మిగిలిన 30ఎంఎల్‌డి వ్యర్థ జలాలు నేరుగా గోదావరిలో కలిసిపోతున్నాయి.

రాజమహేంద్రవరంలో మురుగు నీరంతా నల్లా ఛానల్ ద్వారా నేరుగా గోదావరిలో కలుస్తోంది. ఆవ ఛానల్‌కు అనుబంధంగా 30 ఎంఎల్‌డి సామర్థ్యంతో ఎస్‌టిపి(మురుగుశుద్ధి నిర్వహణ కేంద్రం) ఉన్నా పూర్తిస్థాయిలో పనిచేయట్లేదు. ఈ క్రమంలో ప్లాస్టిక్ వ్యర్థాలన్నీ నేరుగా నదిలో కలుస్తున్నాయి. గత పుష్కరాల్లో కాలుష్య నియంత్రణ మండలి నీటి నాణ్యత పరీక్షించగా పది రెట్లు కాలుష్యం పెరిగినట్లు గుర్తించారు. యుద్ధ ప్రాతిపదికన ప్లాంట్ నిర్మాణం జరిగితేనే లక్ష్యం నెరవేరుతుందని, మురుగు జలాలు గోదావరిలో కలవకుండా రక్షించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు. రాబోయే పుష్కరాల నేపథ్యంలో పూర్తి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

40 శాతం కూడా పూర్తి కాని మురుగునీటి శుద్ధి కేంద్రం

నమామి గోదావరి ప్రాజెక్టును రూ.400 కోట్లతో చేపట్టేందుకు చేపట్టేందుకు అంగీకరించిన కేంద్రం తొలివిడతగా రూ.100 కోట్లు విడుదలకు అంగీకరించింది. మొదట విడతగా రూ.95 కోట్లతో 55ఎంఎల్‌డి ఎస్‌టిపి నిర్మించాలని నిర్ణయించింది. ఇప్పటికే ఉన్న 30 ఎంఎల్‌డి ప్లాంట్‌కు మరమ్మతులు చేస్తే రెండింటితో సమస్యను అధిగమించవచ్చని అధికారులు భావించారు. కేంద్రం 60 శాతం వాటా రూ.53.06 కోట్లు మంజూరు చేసిన తర్వాత చాలా కాలానికి రాష్ట్ర వాటాగా రూ.35.37 కోట్లు మంజూరు చేశారు. ఈ ప్రాజెక్టుకు ఎన్నికల ముందు హడావుడిగా టెండర్లు పిలిచారు. హైదరాబాద్‌కు చెందిన ఓ సంస్థ నిర్మాణ బాధ్యతలను చేపట్టింది. అయితే ఇప్పటి వరకూ రూ.13.26 కోట్లు మాత్రమే విడుదలయ్యాయి. 37 శాతం మాత్రమే నిర్మాణం పూర్తయింది. పాలక ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి త్వరిత గతిన నిర్మానం పూర్తి చేయాలని నగర ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించాలి

నగరంలో పెరిగిన జనాభాకు తగ్గట్టుగా డ్రెయినేజీ వ్యవస్థను ఆధునీకరించాలి. అదే విధంగా మురుగునీటి శుద్ధి కేంద్రం త్వరితగతిన పూర్తి చేయాలి. చిన్న పాటి వర్షాలకు నగరం ముంపునకు గురవుతోంది. ఈ దుస్థితిని అధిగమించేందుకు ఆవ ఛానల్ మార్గాన్ని విస్తరించాలి. అందుబాటులో ఉన్న మురుగునీటి శుద్ధి కేంద్రంలో పూర్తి స్థాయిలో సిబ్బందిని నియమించాలి. పుష్కరాల నేపథ్యంలో నదీ కాలుష్యాన్ని నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- టి.అరుణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి, తూర్పుగోదావరి

అగస్టు నాటికి ఎస్‌టిపి పూర్తి

మురుగునీటి శుద్ధి కేంద్రం ఈ ఏడాది అగస్టు నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాము. నమామి గోదావరి ప్రాజెక్టులో భాగంగా ఈ నిర్మాణం జరుగుతుంది. ఈ నిర్మాణం పూర్తయితే మురుగు నీటి జలాలు పూర్తి స్థాయిలో శుద్ధి చేసి గోదావరిలోకి మళ్లించి కాలుష్యం తగ్గిస్తాం.

- పాండురంగారావు ఎస్ఇ, మున్సిపల్ కార్పొరేషన్

గామన్ వంతెనపై ట్రావెల్స్ బస్సు బోల్తా

యువతి మృతి - మరో ఐదుగురికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం శివారు గామన్ వంతెనపై బుధవారం అర్ధరాత్రి విశాఖ నుంచి హైదరాబాద్ వెళ్తున్న వి.కావేరి ట్రావెల్స్ బస్సు బోల్తాపడింది. ఈ ప్రమాదంలో యువతి మృతి చెందగా 20 మంది గాయపడ్డారు. వీరిలో ఐదుగురికి తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులంతా విశాఖకు చెందిన వారు. డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా బస్సు అదుపుతప్పి ప్రమాదానికి గురైనట్టు ప్రయాణికులు చెబుతున్నారు. ప్రమాదం జరిగిన సమాచారం పోలీసులకు ఆలస్యంగా అందడంతో గంట పాటు క్షతగాత్రులు బోల్తా పడిన బస్సులోనే ఉన్నారు. వారంతా బస్సు కింద ఖాళీ ప్రాంతంలో ఇరుక్కోవడంతో ప్రాణాలతో బయటపడ్డారు. విశాఖకు చెందిన సోదరి ధనలక్ష్మితో కలిసి హైదరాబాద్‌లో ఓ కంపెనీలో ఇంటర్వ్యూకు వెళ్తున్న హోమిని(21) అక్కడికక్కడే మృతి చెందారు. హోమిని తల, మొండెం వేరై నుజ్జునుజ్జయ్యింది. ఎస్‌పి నరసింహ కిశోర్ ఘటనా స్థలాన్ని పరిశీలించారు. సహాయక చర్యలను పర్యవేక్షించారు. రోడ్డు మరమ్మతుల కారణంగా ట్రాఫిక్‌ను అపసవ్య దిశలోకి మార్చారు. ఇది డ్రైవర్ గమనించలేదు. అదేసమయంలో ఎదురుగా వస్తున్న బైక్‌ను తప్పించే క్రమంలో బస్సు బోల్తాపడినట్టు ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఈ ఘటనతో వంతెనపై రెండు గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. గాయపడిన వారిని అంబులెన్స్‌లో రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

క్షతగాత్రులను ఆదుకోవాలి : సిపిఎం

గామన్ బ్రిడ్జిపై కాతెరు సమీపంలో బుధవారం రాత్రి కావేరి ట్రావెల్స్‌కు చెందిన బస్ బోల్తా పడిన ఘటన దురదృష్టకరమని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ అన్నారు. ఈ ఘటనలో మృతి చెందిన కుటుంబాలకు సిపిఎం జిల్లా కమిటీ తమ సానుభూతిని తెలిపింది. గాయపడి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న భాదితులకు మెరుగైన వైద్యం అందించాలని అరుణ్ కోరారు. ప్రయివేటు వాహనాల నిర్లక్ష్యం, మితిమీరిన వేగమే ఈ ప్రమాదానికి కారణమన్నారు. ఇటీవల రాజమహేంద్రవరం ఆర్ట్స్ కాలేజీ వద్ద ప్రైవేట్ ట్రావెల్ వాహనం ఇదే పద్ధతిలో ఇద్దరు యువకులని ఢీ కొట్టడంతో వారు మృతి చెందారన్నారు. ఈ ఘటన మరువక ముందే మళ్లీ ఇలాంటి ప్రమాదం జరగడం బాధాకరమన్నారు. తక్షణమే కావేరి బస్ యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని, ప్రయివేటు వాహనాల మితిమీరిన వేగాన్ని నియంత్రించే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

హార్టికల్చర్ యూనివర్శిటీ సందర్శన

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ఆర్ట్స్ కళాశాలలో బిఎస్‌సి బయోటెక్నాలజీ చదువుతున్న రెండు, మూడు సంవత్సరాల విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా కొవ్వూరులోని హార్టికల్చర్ విశ్వవిద్యాలయాన్ని సందర్శించారు. అధ్యాపకులు డాక్టర్ బి.నాగేశ్వరి, కె.అనూష, కె.జస్వంతి, ఆధ్వర్యంలో అరటి పంటల పరిశోధనలు, ఆధునిక సాగు పద్ధతులు జన్యు శాస్త్ర సాంకేతికత, పర్యావరణా అనుకూల సాగు విధానాల గురించి పరిశోధనా కేంద్రంలోని ప్రధాన శాస్త్రవేత్త పి.లలిత కామేశ్వరి వారికి అవగాహన కల్పించారు. అరటిపంటపై జరుగుతున్న పరిశోధనల గురించి వివరంగా తెలియజేశారు. సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ కె.రవీంద్రకుమార్ టిష్యూ కల్చర్ ద్వారా మొక్కలు తయారు చేసే విధానం వాటి ఉపయోగాలు గురించి తెలియజేశారు. మరో శాస్త్రవేత్త డాక్టర్ శివకుమార్ అరటి, కంద, పెండలంలో జరుగుతున్న పరిశోధనలను, డాక్టర్ లలిత రాణి అరటిలో వివిధ తెగుళ్ల, వాటి నివారణను సమగ్రంగా వివరించారు.

కాటన్ బ్యారేజీ వద్ద చెక్‌పోస్టు ఏర్పాటు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజ్ సెంటర్ వద్ద పోలీసులు చెక్‌పోస్ట్‌ను ఏర్పాటు చేశారు. ఎస్‌పి నరసింహకిషోర్ ఆదేశాల మేరకు సౌత్ జోన్ డిఎస్‌పి భవ్యకిషోర్ పర్యవేక్షణలో ఈ చెక్‌పోస్టు పనిచేస్తుంది. ఇటీవల కాలంలో చైన్ స్నాచింగ్‌లు జరుగుతుండడంతో బ్యారేజ్ సెంటర్ వద్ద చెక్‌పోస్టును ఏర్పాటు చేశారు. వాహనదారులకు రహదారుల భద్రతపై పలు సూచనలు చేసి అవగాహన కల్పించారు. ఈ చెక్ పోస్ట్ వద్ద 24 గంటలూ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తారన్నారు. నెంబర్ బోర్డ్స్ లేకపోయినా, మోటార్ సైకిల్ నడుపుతున్న వాహనదారులకు హెల్మెట్, రికార్డులు లేకున్నా జరిమానా విధిస్తారని డిఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో ధవళేశ్వరం సిఐ టి.గణేష్, ఎస్ఐ క్రాంతి, పోలీసుల సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులను సత్కరిస్తున్న మానవత సభ్యులు

కెరీర్ గైడెన్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

మానవత ఉండ్రాజవరం మండల శాఖ అధ్యక్షులు కఠారి సిద్ధార్థ రాజు ఆధ్వర్యంలో సూర్యారావుపాలెం, వడ్లూరు ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. 9, 10 తరగతి విద్యార్థులు హాజరయ్యారు. ఆయా పాఠశాలల హెచ్‌ఎం అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. పదవ తరగతి మెరిట్ విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కన్వీనర్ కోడూరి రాధా పుష్పవతి మాట్లాడుతూ పోటీ ప్రపంచంలో విద్యార్థులు మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని, ఉన్నత స్థానాలను అధిరోహించాలన్నారు. జిల్లా ప్రతిభ, పురస్కారాల కమిటీ చైర్మన్ బోయపాటి రామలక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలన్నారు. తణుకు మండల అధ్యక్షురాలు కఠారి శారదా దేవి మాట్లాడుతూ దైనందిన జీవితంలో క్రమశిక్షణ పాటిస్తే, ఉన్నత స్థానాలు అధిరోహించవచ్చని తెలిపారు. సిద్ధార్థరాజు మాట్లాడుతూ జీవితంలో ముందుకు వెళ్లడానికి పదో తరగతి మొదటి మెట్టు అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ సర్పంచులు, పెద్దలు మానవత సభ్యులు పాల్గొన్నారు..

ఘనంగా నేతాజీ జయంతి

ప్రజాశక్తి- కడియం

మండలంలోని కడియపులంకలో సత్రం వద్ద గల నేతాజీ సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద గురువారం జయంతి వేడుకల నిర్వహించారు. నేతాజీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూటమి నాయకులు మార్గాని సత్యనారాయణ, బొర్సు సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నేతాజీ సేవలను కొనియాడారు. నేటి యువత నేతాజీని ఆదర్శంగా తీసుకోవాల న్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు నాగులపల్లి వీరబాబు, కె.వెంకటేశ్వరరావు, పి.శేషగిరి, సిహెచ్.శ్రీనివాస్, గారపాటి తాతబ్బాయి, టి.దుర్గారావు, కె.శ్రీనివాస్, మల్లు శివ, సిహెచ్.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

తాళ్లపూడి : రాగోలపల్లి ఎంపిపి పాఠశాల హెచ్‌ఎం దున్నా దుర్గారావు ఆధ్వర్యంలో గురువారం నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. తొలుత సుభాష్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుభాష్ మాట్లాడారు. అహింసా మార్గంలో స్వాతంత్రాన్ని సాధించలేమన్న ఆలోచనతో సాయుధ పోరాటంతోనే దేశానికి విముక్తి అన్న భావనతో దానిని నడిపించిన మహోన్నత స్వాతంత్ర్య సమరయోధుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఆశా కార్యకర్త మునికుమారి తదితరులు పాల్గొన్నారు.

బిక్కవోలు : కొంకుదురు ఉన్నత పాఠశాలలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లిపూడి శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులతో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య సమర యోధుల్లో అగ్రగణ్యుడు, అలుపెరుగని పోరాటంతో ఓటమి ఎరుగని మహానేత నేతాజీ సుభాష్ చంద్ర బోస్ అని అన్నారు. స్వాతంత్రోద్యమ చరిత్రలో నేతాజీ పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఈశ్వరరెడ్డి, లక్ష్మణరెడ్డి, వలీషా, సుధాకరరెడ్డి, చౌదరి, శిరీష, రాజశేఖర్. విద్యార్థులు పాల్గొన్నారు.

బిక్కవోలులో నేతాజీకి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

గోపాలపురం వెటర్నరీ అసిస్టెంట్ డైరెక్టర్‌గా చెన్నకేశవులు

ప్రజాశక్తి - గోపాలపురం

గోపాలపురం పశు వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్‌గా ఇ.చెన్నకేశవులు గురువారం ఉద్యోగ బాధ్యతలను చేపట్టారు. ఆయన గతంలో నెల్లూరు జిల్లా కందుకూరు మండలంలో పనిచేశారు. ఉద్యోగోన్నతిలో భాగంగా గోపాలపురం ఎడిగా వచ్చారు. వెటర్నరీ డాక్టర్లు ఎం.ధరణ్‌బాబు, బాలాజీ శేఖర్, సిబ్బంది సోమేశ్వరరావు, రాటాలు, ఎహెచ్‌లు ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి, శాలువా కప్పి అభినందనలు తెలిపారు. గోపాలపురం, తాళ్లపూడి మండలాల పాడి రైతులకు అందుబాటులో ఉంటూ ప్రభుత్వం అందించే సేవలు, పథకాలు రైతులకు చేరే విధంగా అంకితభావంతో పని చేస్తానని తెలిపారు.

చెన్నకేశవులకు శుభాకాంక్షలు చెబుతున్న సిబ్బంది

పేదల ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం

వైద్యాధికారులు లేకుండానే 104 శిబిరాలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పేదల వైద్యం పట్ల అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. ప్రజలకు తక్షణ వైద్య సాయం కోసం 104 సేవలను ప్రభుత్వం నిర్వహిస్తుంది. వైద్యాధికారులు లేకుండానే 104 వాహనాల శిబిరాలను నిర్వహించడం నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది.

మండలంలో ఉండ్రాజవరం, వేలివెన్ను కేంద్రాలుగా రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కొనసాగుతున్నాయి. వీటిలో ఉండ్రాజవరానికి చెందిన వైద్యులు శిబిరాల్లో అందుబాటులో ఉంటున్నప్పటికీ, వేలివెన్నుకు చెందిన డాక్టర్లు మాత్రం ఏ వైద్య శిబిరానికీ హాజరు కావట్లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇదే విషయమైన వైద్య శిబిరానికి హాజరైన సిబ్బందిని రోగులు ప్రశ్నిస్తున్నారు. వారు పొంతన లేని సమాధానాలతో విసిగివేసారుతున్నారు. ఎంఎల్‌హెచ్‌పిలు మాత్రమే వైద్యసేవలు అందిస్తున్నారు. మధుమేహం, బిపి వంటి పరీక్షలు మాత్రమే నిర్వహిస్తున్నారని రోగులు తెలుపుతున్నారు. అత్యవసర సేవలకు ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన పలువురు అధికారులు మండలానికి వెలుపల, పరిసర పట్టణాలలో నివసించడంతో ప్రజలకు సరైన సమయంలో సేవలు అందడం లేదు. ఉన్నతాధికారులు పరిశీలించి, తగు చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

వైద్యులు లేకుండానే వైద్యసేవలు అందిస్తున్న 104 సిబ్బంది

వ్యాసరచన పోటీలకు 152 మంది హాజరు

ప్రజాశక్తి - తాళ్లపూడి

జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని కొవ్వూరు ఎబిఎస్ అండ్ పిఆర్ఆర్ డిగ్రీ కళాశాలలో గురువారం నియోజకవర్గ స్థాయిలో 'ఓటర్లు, ప్రజాస్వామ్య విలువలు' అనే అంశంపై వ్యాసరచన, వక్తృత్వ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్వీప్ కో-ఆర్డినేటర్ జోడాల వెంకటేశ్వరరావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని మూడు మండలాలకు చెందిన 152 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారన్నారు. విజేతలైన 24కి ఓటర్ల దినోత్సవం రోజున జరిగే కార్యక్రమంలో ఆర్‌డిఒ ప్రశంసా పత్రాలు అందిస్తారన్నారు. ఈ పోటీలకు కొవ్వూరు తహశీల్దార్ ప్రసాద్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.రామ్మోహన్, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వై.రమేష్ పోటీ పరీక్షలను పర్యవేక్షించారు. ఎ.రాణి, టి.శ్రీనివాస్ జడ్జిలుగా వ్యవహరించారు.

బ్రహ్మాజీకి జాతీయ పురస్కారం

ప్రజాశక్తి - బిక్కవోలు

తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్, ఆంధ్రప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో విశేష సేవలకు విభిన్న ప్రతిభవంతులకు అవార్డ్స్‌లో భాగంగా సాహిత్యం, విద్య రంగంలో బిక్కవోలు నేతాజీ శ్రీ విద్యానికేతన్‌లో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న తాతవోలు వీర వెంకట బ్రహ్మాజీకి మహానంది జాతీయ పురస్కారం-2025 దక్కింది. విజయవాడలో పుల్లేటికుర్తి ప్రసాద్, అన్నపూర్ణ ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణుల కల్యాణమండలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ఈ పురస్కారం అందుకున్నారు. ట్రస్టు చైర్మన్ మాచరపు గౌరిశంకర్, విస్సో ట్రస్ట్ చైర్మన్ తాతారావు, ఆధ్యాత్మికవేత్త శివస్వామి, పెద్దగాడి మోహన్ రవిశంకర్, డాక్టర్ కెఎన్ఆర్, హెల్పింగ్ హాండ్స్ చైర్మన్ గణేష్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నేతాజీ శ్రీ విద్యానికేతన్ కరెస్పాండంట్ పి.త్రినాథ, ప్రిన్సిపల్ పి.పద్మావతి, డైరెక్టర్ పి.శ్రీహర్ష, ఉపాధ్యాయులు అభినందనలు తెలియ జేశారు.

పలు కుటుంబాలకు వెంకటలక్ష్మి పరామర్శ

ప్రజాశక్తి - సీతానగరం

జనసేన పార్టీ 'నా సేన కోసం నా వంతు' కో-ఆర్డినేటర్, రాజానగరం ఎంఎల్‌ఎ బత్తుల బలరామకృష్ణ సతీమణి బత్తుల వెంకటలక్ష్మి గురువారం పలు కుటుంబాలను పరామర్శించారు. వెదుళ్లపల్లి గ్రామానికి చెందిన తన్నీరు గంగరాజు ఇటీవల మతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించారు. మనోధైర్యం చెప్పారు. సీతానగరం గ్రామానికి చెందిన జగతా చల్లంగి అనారోగ్యంతో బాధపడుతూ రాజమండ్రిలో భానుతేజస్ మల్టీ స్పెషలిటీ హాస్పిటల్ వైద్యం పొందుతున్నారు. విషయం తెలుసుకుని వారిని పలుకరించారు. ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. అనంతరం కుటుంబ సభ్యులతో మాట్లాడి మనోధైర్యం తెలిపారు. ఆమె వెంట కూటమని నాయకులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

కడియం : మురముండ 33/11కెవి సబ్ స్టేషన్ పరిధిలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపేస్తున్నామని రాజమహేంద్రవరం రూరల్ విద్యుత శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ శ్రీధర్‌వర్మ తెలిపారు. మురమండ సబ్ స్టేషన్ నుంచి సరఫరా అయ్యే 11కెవి మధవరాయుడు పాలెం ఫీడర్, మురమండ హెడ్ క్వార్టర్ ఫీడర్, ఇండస్ట్రియల్, దుళ్ల ఫీడర్, పొట్టిలంక ఫీడర్, మెహెర్ గాయత్రి ఫీడెర్, మురమండ అగ్రికల్చర్ ఫీడర్లకు విద్యుత్ సరఫరాను నిలిపేస్తామన్నారు. ఈ కారణంగా మురమండ, దుళ్ల, మాధవవరాయుడు పాలెం, దామిరెడ్డిపల్లి, వీరవరం, పొట్టిలంక ఫీడర్లపై ఉన్న వ్యవసాయ బోర్లకు, గృహలకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందనఅనరు. విద్యుత్ వినియోగదారులు దీన్ని గుర్తించి సహకరించాలని కోరారు. వ్యవసాయ బోర్లకు తెల్లవారు జామున 5 గంటల నుంచి 8గంటల వరకూ సరఫరా ఉంటుందన్నారు.

'అస్సాగో' ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నీ

ప్రజాశక్తి-గోకవరం

మండలంలోని గుమ్మళ్ల దొడ్డి గ్రామంలో అస్సాగో కంపెనీ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్‌లో నాలుగు గ్రామాలకు చెందిన జట్టు పాల్గొన్నాయి. గురువారం వెదురుపాక, బావాజీ పేట జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. ఈ కార్యక్రమంలో అస్సాగో కంపెనీ వైస్ ప్రెసిడెంట్ వికె.శుక్ల, హెచ్‌ఆర్.చంద్రశేఖర్, హెచ్‌ఆర్ రమేష్, ఎఎస్ఐ భవాని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఘనంగా లోకేష్ పుట్టినరోజు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్రంలో టిడిపిని, ఎన్‌టిఎ కూటమిని భవిష్యత్తులో సమర్థవంతంగా నడపగలసత్తా ఉన్న నాయకుడు నారా లోకేష్ అని ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. మంత్రి లోకేష్ పుట్టినరోజును ఘనంగా నిర్వహించారు. అనంతరం భవాని చారిటబుల్ ట్రస్టు, ఎన్‌టిఆర్ ట్రస్టు, టిడిపి ఆధ్వర్యంలో స్థానిక ప్రియాంక గార్డెన్స్‌లో మెగా రక్తదాన కార్యక్రమం జరిగింది. తొలుత ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి శ్రీనివాస్ స్వయంగా రక్తదానం చేశారు. తొలుత పుట్టిన రోజు కేక్‌ను కట చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, మాజీ మేయర్ ఆదిరెడ్డి వీరరాఘవమ్మ, రాష్ట్ర కార్యదర్శి కాశి నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

దేవరపల్లి : దేవరపల్లి మండలం యర్నగూడెం జడ్‌పి హైస్కూల్లో ఐటి మంత్రి నారా లోకేష్ జన్మదిన సందర్భంగా ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు సమకూర్చిన పరీక్ష సామగ్రిని పదోతగరతి విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో బొల్లిన విజయభాస్కర్ జూనియర్ కళాశాల చైర్మన్ గద్దె శ్రీనివాస్ ప్రిన్సిపల్ ఛత్రపతి శివాజీ, హైస్కూల్ పేరెంట్స్ కమిటీ చైర్మన్ బొంతా సోమరాజు, హెచ్‌ఎం చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

గోపాలపురం : విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ జన్మదిన వేడుకలు గురువారం మండలంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మద్దిపాటి వెంకటరాజు సౌజన్యంతో సమకూర్చిన పరీక్ష సామగ్రిని మండలంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న సుమారు 700 మంది విద్యార్థులకు అందించారు.

సీతానగరం : రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జన్మదినోత్సవ వేడుకలను టిడిపి యువ నాయకుడు పెందుర్తి అభిరామ్ ఆధ్వర్యంలో రాజానగరం నియోజకవర్గ వ్యాప్తంగా గురువారం నిర్వహించారు. స్థానిక కోరుకొండ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో అభిరామ్ ప్రత్యేక పూజలు జరిపారు. మంత్రి లోకేష్ నూరేళ్ల ఆయురారోగ్యాలతో ఉండాలని, మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని పూజలు నిర్వహించారు. సీతానగరం మండలంలో వంగలపూడి సీతానగరంలో పలు ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల మధ్య కేక్ కటింగ్ చేశారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అభిరామ్ మాట్లాడుతూ లోకేష్ పుట్టినరోజు వేడుకలు పురస్కరించుకొని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పంపిణీ చేయడం ఎంతో సంతృప్తినిచ్చిందన్నారు. కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా ప్రభుత్వ విద్యాలయాల్లో విద్యార్థులు కూడా ఉత్తమ ర్యాంకులు సాధిస్తున్నారన్నారు. ఐటి శాఖ, విద్యాశాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ అభివద్ధికి లోకేష్ ఎనలేని కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు గద్దె సురేష్, తెలగంశెట్టి శ్రీనివాస్, మింగి లక్ష్మీనారాయణ, కట్టా సత్తిబాబు, పెంటకోట శివ, నాగ రమేష్, తిరుమలనాధుని సూరిబాబు, అడ్డాల సత్తిబాబు, టిడిపి నాయకులు, కార్యకర్తలు, పెందుర్తి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల మధ్య కేక్ కట్ చేస్తున్న పెందుర్తి అభిరామ్

గ్రావెల్ ట్రాక్టర్ స్వాధీనం

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని చందుర్తిలో గ్రామ శివారున పోలవరం పుష్కర కాలువ గట్టు నుంచి అక్రమంగా తరలిస్తున్న గ్రావెల్ ట్రాక్టర్‌ను గురువారం గ్రామ రెవెన్యూ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అనంతరం గొల్లప్రోలు పోలీసులకు అప్పగించారు, ట్రాక్టర్ డ్రైవర్ వానపల్లి శ్రీను పై ఎస్ఐ ఎన్.రామకృష్ణ కేసు నమోదు చేశారు.

జాతీయ రహదారి భద్రత వారోత్సవాల ముగింపు

ప్రజాశక్తి - యానాం

కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు భారత ప్రభుత్వం యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఏడు రోజులపాటు నిర్వహించిన జాతీయ రహదారి భద్రతా వారోత్సవాలు గురువారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా జిల్లా యువజన అధికారి త్రిరి గోపి మాట్లాడుతూ పోలీస్ శాఖ సహకారంతో ట్రాఫిక్ నిబంధనలపై వాహనదారులకు అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఆఖరి రోజు విన్నా సెంటర్, పాత బస్సాండ్, కొత్త బస్టాండ్ ప్రాంతాల్లో హెల్మెట్ వినియోగంపై అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ గవర్నమెంట్ ఐటిఐ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రీమిక్స్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారని తెలిపారు. వాలంటీర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వాలంటీర్లకు ట్రాఫిక్ ఎస్ఐ శేరు నూకరాజు ద్వారా సర్టిఫికెట్స్ అందించామన్నారు.

ఉపాధ్యాయ దంపతులు గంగరాజు, నీలిమ

ఢిల్లీ గణతంత్ర వేడుకలకు ఉపాధ్యాయ దంపతులకు ఆహ్వానం

ప్రజాశక్తి -యానాం

యానాం ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయ దంపతులకు కామాడి గంగరాజు, నీలిమలకు న్యూఢిల్లీలో జరిగే గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఆహ్వానం అందింది. యానాంలోని మెట్టకుర్రులో తమ ఇంటిపై, యానాం విద్యుత్ శాఖ ప్రోత్సాహంతో రూ.2,25,000 (రూ.78,000 సబ్సిడీ) పెట్టుబడితో పిఎం సూర్య ఘర్ మఫ్ట్ బిజిలీ యోజన స్కీమ్ ద్వారా 3 కెవి రూఫ్‌టాప్ సోలార్ ప్లాంట్‌ను ఏర్పాటు చేసుకోవడంతో ఈ అవకాశం వచ్చింది.

ఆదిత్య ప్రొఫెసర్‌కు రమేష్ డాక్టరేట్

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ టెక్నాలజీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్ఎవిఎస్‌కె. రమేష్‌కు హిమాచల్ ప్రదేశ్‌లోని అర్ని యూనివర్సిటీ డాక్టరేట్ ప్రదానం చేసినట్లు విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్ రెడ్డి తెలిపారు. ఆదిత్య యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ దోల సంజయ్ ఎస్.సహకారంతో ఎస్ఎవిఎస్‌కె.రమేష్ సమర్పించిన సిద్ధాంతానికి ఈ డాక్టరేట్ అందించినట్లు తెలిపారు. డాక్టర్ రమేష్‌ను విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేష రెడ్డి, వైస్ చైర్మన్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్ ఆదిరెడ్డి, డీన్ డాక్టర్ పివిజివిఎస్‌కె.కుమార్, డాక్టర్ వైజిఎస్.సుబ్బారావు అభినందించారు.

బీచ్ రోడ్డుకు మరమ్మతులు

ప్రజాశక్తి-యు.కొత్తపల్లి

తుపాను సమయాలలో అలల తాకిడికి ధ్వంసమైన ఉప్పాడ, కాకినాడ బీచ్ రోడ్డుకు కూటమి ప్రభుత్వం రావడంతో మోక్షం కలిగింది. గురువారం అధికారులు ధ్వంసమైన బీచ్ రోడ్డుకు ఎట్టకేలకు మరమ్మత్తులు చేపడుతున్నారు. కొన్నేళ్లుగా బీచ్ రోడ్డు గుంతల మయంగా ఉండడంతో వాహనదారులు నరకయాతన చూశారు. సంక్రాంతి పండుగ లోగా రోడ్డున్ని మరమ్మతులు చేపట్టాలని కూటమి ప్రభుత్వం ఆదేశాలు ఇవ్వడంతో పండుగ వెళ్లిన వెంటనే బీచ్ రోడ్డు గుంతలు పూడ్చి రోడ్డు పనులు చేపట్టారు. ఈ రోడ్డు పనులను కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ పరిశీలించారు.

నేడు పలు గ్రామాలకు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోట విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలో 11 కెవి ఫీడర్లు, ట్రీ కటింగ్ మరమ్మత్తుల్లో భాగంగా శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉండూరు, పి.వేమవరం, కాపవరం, గోంచాల, బ్రహ్మానందపురం, చంద్రంపాలెం, నవర, వేట్లపాలెం, బి.రాయవరంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఇఇ ప్రభాకర్ తెలిపారు.

విద్యార్థుల పారిశ్రామిక సందర్శన

ప్రజాశక్తి-గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య తృతీయ సంవత్సరం అగ్రి కల్చర్ ఇంజనీరింగ్ విద్యార్థులు పారిశ్రామిక సందర్శనలో భాగంగా విశాఖపట్నంలోని హార్మోని ఫుడ్స్ ప్రయివేట్ లిమిటెడ్‌ను సందర్శించారు. ఈ ప్లాంట్‌లో టెక్నికల్ సిబ్బంది ప్లాంట్ కెపాసిటీ ఒకరోజుకు 300 టన్నుల ఉత్పత్తి అవుతుందని, ప్లాంట్ యొక్క వివిధ దశ పనితీరు గురించి విద్యార్థులకు వివరించారు. ఆదిత్య విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, యూనివర్సిటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎన్.సతీష్ రెడ్డి, డిప్యూటీ ప్రో ఛాన్సలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, ప్రో వైస్ ఛాన్సలర్ డాక్టర్ రమాశ్రీ, అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం.ఎల్.రాజేష్ మరియు విభాగాధిపతి డాక్టర్ కృష్ణ కాంత్ విద్యార్థులను అభినందించారు.

ఆదిత్య విద్యార్థులకు ప్లేస్‌మెంట్

ప్రజాశక్తి-గండేపల్లి

ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాల బి.ఫార్మసీ నాలుగో సంవత్సరం విద్యార్థులు 13 మందికి విశాఖపట్నంలోని సిన్జీన్ కంపెనీలో ప్లేస్‌మెంట్ సాధించారని ప్రిన్సిపల్ డాక్టర్ కె.రవి శంకర్ తెలిపారు. ఎంపికైన వారికి వార్షిక వేతనం రూ.2.40 లక్షలని తెలిపారు. ఉద్యోగాలు పొందిన ఎం.కిరణ్‌కుమార్, ఎండీ.షాహిల్, జె.శివ, పి.సత్యపవిత్, లోకేష్ కుమార్, వి.ఉద్ధిత్, ముఖేష్ కుమార్, అవినాష్ కుండల్, అనీష్ శర్మ, అవిజిత్ సర్కార్, ఎం.ప్రవీష్, సుభాంకర్ రాయ్, ఎండి.ఇర్షాద్‌ను అభినందించినట్లు తెలిపారు.

ప్రణాళికాబద్ధంగా రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగరంలో రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశించారు. గురువారం నగరంలోని దానవాయిపేట రోడ్డు, గోరక్షణపేట నుంచి ఎవి.అప్పారావు రోడ్డుకు సంబంధించిన రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్‌ను పట్టణ ప్రణాళికా విభాగపు అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో రోడ్లను అభివృద్ధి చేస్తున్నామన్నారు. రోడ్ల విస్తరణ కోసం స్థలాన్ని స్వచ్ఛందంగా ఇచ్చిన వారికి టిడిఆర్‌లు ఇస్తామని తెలిపారు. దానవాయిపేట జాగృతి బ్లడ్ బ్యాంకు రోడ్డులో టిడిఆర్ కోసం వచ్చిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కోరుకొండ రోడ్, ఈస్ట్ రైల్వే స్టేషన్ రోడ్ విస్తరణ కార్యక్రమం చేపడుతున్నామని, వారికి కూడా టిడిఆర్‌లు ఇస్తామని తెలిపారు. 2027 సంవత్సరములో జరుగనున్న పుష్కరాలను దృష్టిలో పెట్టుకుని నగరాభివృద్ధితో పాటు రోడ్ల విస్తరణకు కూడా సమగ్రమైన ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రోడ్ డెవలప్ మెంట్ ప్లానులను సిద్ధం చేస్తున్నామన్నారు. ప్రధాన రహదారులతో పాటు దానవాయిపేట, ప్రకాష్ నగర్ వంటి ప్రాంతాల్లో అంతర్గత రహదారులను కూడా అభివృద్ధి ప్రణాళికలు తయారు చేస్తామని తెలిపారు. ఆయన వెంట సిటీ ప్లానర్ కోటయ్య, డిప్యూటీ సిటీ ప్లానర్ సత్యనారాయణరాజు, ప్లానింగ్ సెక్రటరీలు పాల్గొన్నారు.

రోడ్డు మ్యాపును పరిశీలిస్తున్న కమిషనర్ కేతన్‌గార్గ్

అత్తానికి 46 అరటి పండ్లు

ప్రజాశక్తి - కడియం

మండలంలోని వేమగిరి నెంబర్-1 ప్రాథమిక పాఠశాలలో బడితోటలో భాగంగా అరటిమొక్కలను పెంచారు.అందులో అరటి గెలలు కోయగా వాటిలో ఒక్క అత్తానికి 40 నుండి 46 అరటి పండ్లు కాశాయి. ప్రకృతి సాగులో భాగంగా దీన్ని పండించామని హెచ్ఎం కె.జయరాజు తెలిపారు. అరటి గెలలు మరింత ముగ్గిన తరువాత పిల్లలకు అందిస్తామన్నారు.

పోషకాహార కిట్ల అందజేత

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్

టిబి బాధితులకు పోషకాహార కిట్లను గురువారం పంపిణీ చేశారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ప్రధానమంత్రి టిబి విముక్త భారత్ కార్యక్రమం స్ఫూర్తితో నిక్షయ్ మిత్ర హోదాలో కలెక్టర్ పి.ప్రశాంతి ఒక బాలికను దత్తత తీసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రశాంతి మాట్లాడుతూ జిల్లాలో క్షయను పారదోలేందుకు స్వచ్ఛందంగా "నిక్షయ మిత్రా" లుగా పేర్లు నమోదు చేసుకోవడం ద్వారా టిబి బాధితులకు ప్రభుత్వం అందించే పోషణ పథకానికి మీ వంతు చేయూతనివ్వడం సాధ్యం అవుతుందని తెలిపారు. ప్రధానమంత్రి ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో నిక్షయ మిత్రులుగా అందరూ భాగస్వాములు వ్వాలన్నారు. టిబి నిర్మూలనకు మరింత మంది వ్యాపారవేత్తలు, అధికారులు, ప్రజలు ముందుకు రావాలని పిలుపు ఇచ్చారు. దత్తత తీసుకున్న వ్యక్తులు ఒక వ్యక్తి కోసం నెలకు రూ.700 చొప్పున ఆరు నెలల పాటు రూ.4200 ఆర్థిక సాయంతో పోషకాహారాన్ని కిట్ల రూపంలో అందిస్తున్నామన్నారు. పోషక పదార్థాలతో పాటుగా వ్యాయామం చేయడం తప్పనిసరి అని కలెక్టర్ తెలిపారు. జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎస్.వసుంధర మాట్లాడుతూ రోగులకు పోషకాహార సహాయం అందించే ప్రత్యక్ష మద్దతును అందించడం కోసం ఆర్థిక సాయం అందించాలని కోరారు. ఆర్థిక సాయం అందించేవారు. బ్యాంకు ఖాతా నెంబరు 50100559027301,IFSC: HDFC0008068కు జమ చేయాలని కోరారు

పలుచోట్ల పశు వైద్య శిబిరాలు

ప్రజాశక్తి - సీతానగరం

గురువారం జాతీయ పశు వ్యాధి నియంత్రణ పథకంలో భాగంగా మండల పశుసంవర్థక శాఖ వైద్యులు డాక్టర్ ఫణీంద్ర ఆధ్వర్యంలో వంగలపూడి ఆర్.ఎస్.కె లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. 82 పశువులకు,70 జీవాలకు చికిత్సలు చేశారు. 53 మంది పశువుల రైతులు లబ్ధి పొందారు. పాడి పెంపకంలో శాస్త్రీయ యాజమాన్య పద్ధతులపై డాక్టర్ ఫణీంద్ర రైతులకు అవగాహన కలిగించారు. అనంతరం రైతులకు ఉచిత మందులు, పశువులకు నట్టల నివారణ మందులు, పశు వ్యాధి చికిత్సలు, గర్భకోశ వ్యాధుల చికిత్సలు, జీవాలకు టీకాలు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమం సందు సర్పంచ్ కొంచా అన్నపూర్ణ, కూటమి నాయకులు, ఏ హెచ్ ఏ లు గీతిక, సుధాకర్, యాస్మిన్, వెంకటేశ్వర్లు, చిట్టిబాబు, గోపా మిత్ర పోశారావు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లులో పశువైద్య శిబిరం

గోకవరం : జిల్లా పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ఉచిత పశు వైద్య శిబిరాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వైద్యాధికారిణి అనిత అన్నారు. గురువారం గుమ్మళ్ళదొడ్డిలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. నట్టల నివారణ మందులు పంపిణీ, వ్యాధినిరోధక టీకాలు, పశువులలో వచ్చే గర్భకోశ సంబంధించిన వ్యాధులు, చూడి పరీక్షలు, లేగ దూడలలో ఏలిక పాముల నివారణకు మందులు అందించారు. ఈ సర్పంచ్ శరకణం రామలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు కోట సత్యవతి, నాయకులు, పశు వైద్య సిబ్బంది, రిలయన్స్ ఫౌండేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

చాగల్లు : చాగల్లు మండలం మర్కొండపాడులో గురువారం పశు సంవర్థక శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ యు.ముకేష్ వర్మ వేణులతో పశు వైద్య శిబిరం ప్రారంభించారు. 92 పశువులకు, 48 దూడలకు, 129 కోళ్లకు నట్టల నివారణ మందులు, లంపి చర్మ వ్యాధి సోకుండా 74 పశువులకు, గొంతువాపు వ్యాధి రాకుండా 292 పశువులకు, కొక్కెర వ్యాధి రాకుండా 400 కోళ్లకు నివారణ టీకాలు వేశారు. పశువులకు బాహ్య పరాన్న జీవుల నిర్మూలన, గర్భకోశ వ్యాధుల చికిత్స -18, చూడు పరీక్షలు-14 పశువులకు చేశారు. 67 మంది పాడిరైతులు పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా సర్పంచ్ కంఠేకి లక్ష్మి, ఎంపిపి మట్టా వీరాస్వామి, వివిధ పార్టీల నాయకులు, సుంకవల్లి రమేష్, ఉప్పులూరి చిరంజీవి, పశు సహాయ సిబ్బంది పాల్గొన్నారు.

సంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిఎల్‌పిఒ నాగలత

సీతానగరంలో డిఎల్‌పిఒ పర్యటన

ప్రజాశక్తి - సీతానగరం

సీతానగరం గ్రామంలో డిఎల్‌పిఒ నాగలత గురువారం పర్యటించారు. పంచాయతీ పరిధిలోని చెత్త సంపద కేంద్రాలను పరిశీలించారు. పారిశుధ్య పనులపై పంచాయతీ కార్యదర్శితో సమీక్షించారు. ఇళ్ల నుంచి సేకరించిన చెత్తను సంపద కేంద్రాలకు తరలించాలన్నారు. ప్రతి రోజూ సమయ పాలన పాటించాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. గ్రామంలో చెత్తా చెదారం లేకుండా ప్రత్యే శ్రద్ధ తీసుకోవాలని ఆదేశించారు. ఇంటి, కొళాయి పన్నులను నూరుశాతం వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఎస్‌పివి.సత్యనారాయణ మూర్తి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ కుటుంబానికి 'తలారి' పరామర్శ

ప్రజాశక్తి - తాళ్లపూడి

పితృ వియోగంతో బాధపడుతున్న తాడిపూడి సర్పంచ్ నామా శ్రీనివాస్ కుటుంబాన్ని వైసిపి కొవ్వూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎంఎల్ఎ తలారి వెంకట్రావు గురువారం పరామర్శించారు. కుటుంబ సభ్యులకు సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట ఎంపిపి జొన్నకూటి పోసిరాజు, యాళ్ల బాబూరావు, సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు, కెపి రామారావు, వైసిపి నాయకులు ఉన్నారు.

శ్రీనివాస్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న తలారి వెంకట్రావు

మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన

ప్రజాశక్తి-పిఠాపురం

మండలంలోని మల్లాం జెడ్‌పి ఉన్నత పాఠశాల విద్యార్థులకు పిఠాపురం రూరల్ ఎస్ఐ గుణశేఖర్ ఆధ్వర్యంలో మత్తుపదార్థాల అనర్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ గంజాయి, తదితర మత్తు పదార్థాల వాడకం వల్ల ఆరోగ్యం క్షీణించడమే కాదు ప్రాణాపాయం తలెత్తి జీవితాలు సారించలేనామన్నారు. ఎలాంటి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా ఉద్యోగాలే లక్ష్యంగా ఇప్పటి నుంచి సిద్ధం అవ్వాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో సైబర్ మోసాలు పట్ల అవగాహన ముఖ్యమని సైబర్ మోసాల గురించి విద్యార్థులకు వివరించారు.

భవిత విద్యార్థులకు ఫిజియోథెరపీ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రంలో వికలాంగ బాలలకు నిర్వహిస్తున్న ఫిజియోథెరపీని బాలల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ విజిరెడ్డి, చౌదరి అన్నారు. గురువారం భవిత కేంద్రంలో నిర్వహించిన ఫిజియోథెరపీ కేంద్రాన్ని ఆయన సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన తల్లిదండ్రులతో మాట్లాడారు. ఈ ఫిజియోథెరపీ వల్ల శారీరక వైకల్యం ఉన్న బాలలకు సత్ఫలితాలు వస్తున్నందున బాలల తల్లిదండ్రులు క్రమం తప్పక తమ పిల్లలను ఈ ఫిజియోథెరపీ కేంద్రానికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ అవర్ల, హెచ్ఎం ఎంఎల్.శివజ్యోతి, భవిత సిబ్బంది బి.దుర్గాప్రసాద్ రెడ్డి, బి.ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాళ్లరేవు : విద్యుత్ ఉపకేంద్రంలో మరమ్మత్తుల నిమిత్తం నేడు ఉదయం 10.00 గంటల నుంచి మధ్యాహ్నం 12.00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు ఇఇ ఎస్.ఉదయ భాస్కర్ తెలిపారు. తాళ్లరేవు, సీతారామపురం, కోరంగి, మల్లవరం, పోలేకుర్రు, జార్జిపేట, నీలపల్లి, గాడిమొగ, చినవలసల, పెదవలసల, పత్తిగొంది, బొద్దుచిన వెంకటాయపాలెంలో సరఫరా ఉండదన్నారు.

చక్కని చేతిరాత భవిష్యత్తుకు పునాది

ప్రజాశక్తి-పిఠాపురం

చక్కని చేతిరాత విద్యార్థి బంగారు భవిష్యత్తుకు పునాది అని జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్ అన్నారు. గురువారం జిల్లా స్థాయి చేతిరాత దినోత్సవం సందర్భంగా స్థానిక ఆర్‌ఆర్‌బి హెచ్‌ఆర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లాస్థాయి చేతిరాత పోటీలను జిల్లా సైన్స్ ఆఫీసర్ ఎం.శ్రీనివాస వినీల్, జిల్లా చేతిరాత కో ఆర్డినేటర్ బి.అబ్రహం హన్స్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ పోటీలను జిల్లా విద్యాశాఖ అధికారి పి.రమేష్, డిప్యూటి విద్యాధికారి వెంకటేశ్వరరావు కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎన్.యహియాఖాన్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ పల్లా లక్ష్మణరావు, రాగం పాదాలు, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు ఎస్ఎంసి కమిటీ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి కృషి చేయాలి

ప్రజాశక్తి-గండేపల్లి

గ్రామంలో పారిశుధ్యం తాగునీరు వంటి సమస్యలు లేకుండా గ్రామాభివృద్ధి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని గ్రామ సర్పంచ్ లలిత పంచాయతీ కార్యదర్శి ఫణీంద్ర కుమార్ అన్నారు. గురువారం స్థానిక సచివాలయం వద్ద ఏర్పాటు చేసిన గ్రామసభలో సర్పంచ్ లలిత పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో పారిశుధ్యం, తడి చెత్త, పొడి చెత్తలను పూర్తిస్థాయిలో సేకరించేందుకు అన్ని చర్యలు చేస్తున్నామని దీనికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యుడు ఎం.రామకృష్ణ, వార్డు మెంబర్లు, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో ఎంపిడిఒ తనిఖీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

జి.రాగంపేటలోని మండల పరిషత్ ప్రాథమిక, యుపి పాఠశాలలను గురువారం ఎంపిడిఒ శ్రీ.లలిత తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలకు ప్రతిరోజూ హాజరవుతున్న విద్యార్థుల సంఖ్యను పరిశీలించారు. విద్యార్థులకు అందజేసే మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు. భోజన నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఈ రెండు పాఠశాలల్లో 80 శాతం పైగా విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలలకు హాజరవుతున్నారన్నారు. 90 శాతం పైగా విద్యార్థులు మధ్యాహ్న భోజనం చేస్తున్నారన్నారు.

లబ్ధిదారుల సర్వే నిర్వహించాలి

ప్రజాశక్తి-కాకినాడ

టిడ్కో ఫస్ట్ ఫేజ్‌లో గృహాలు పొందిన లబ్ధిదారుల సర్వే చేపట్టాలని నగరపాలక సంస్థ కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి సూచించారు. గృహాలు పొందిన 1,152 మందిలో ఎంత మంది లబ్ధిదారులు ఆ గృహాల్లో నివసిస్తున్నారు అనే విషయంపై సమగ్ర సర్వే చేపట్టాలని ఆయన తెలిపారు. దీనిలో భాగంగా వార్డ్ వెల్ఫేర్ సెక్రటరీలు, డేటా ఎంట్రీ ఆపరేటర్లతో ఆయన గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో సమావేశమయ్యారు. లబ్ధిదారుల బయోమెట్రిక్ సర్వే సమగ్రంగా ఎలా చేపట్టాలనే విషయంపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిఆర్ఒ శైలజ, యుపిఎ సెక్షన్ సూపరింటెండెంట్ సతీష్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

లుసిడాలో లిప్సికకు ప్రథమ స్థానం

ప్రజాశక్తి - సామర్లకోట

జిల్లాస్థాయిలో లుసిడా (ఇంగ్లీష్ హ్యాండ్ రైటింగ్) పోటీల్లో సామర్లకోట జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల విద్యార్థిని బి.లిప్సికకు ప్రథమ స్థానం లభించిందని పాఠశాల హెచ్ఎం యు.మీనా మాధురి తెలిపారు. పిఠాపురం ఆర్‌ఆర్‌బిహెచ్ఆర్ పాఠశాలలో జరిగిన పోటీల్లో కర్త డైరెక్టర్‌గా బి.అబ్రహాం హన్స్, పి.వినీల్, జిల్లా సైన్స్ అధికారులు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించినట్లు తెలిపారు. విజేతైన విద్యార్థినికి బహుమతి ప్రశంసాపత్రం అందజేయగా హెచ్ఎం మీనా మాధురి పాఠ్యాయులు విద్యార్థిని అభినందించారు.

మాజీ ఎంపిటిసి సింహాచలం మృతి

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని లచ్చిరెడ్డిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి సభ్యురాలు చిట్టిమల్లు సింహాచలం (56) బుధవారం రాత్రి గుండెపోటుతో మరణించినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు.

సత్తెమ్మ ఆలయం వద్ద అన్నదానం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక వరహాలయ్యపేట శివారు సత్తెమ్మ పేట సత్తెమ్మ ఆలయం వద్ద గురువారం అమ్మవారి జాతర ముగింపు సందర్భంగా మహా అన్నదానం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమాన్ని సిరికి కృష్ణ, రాయపల్లి వీరబాబు, నాళం నాగేశ్వరరావు, గొర్లి వినాయకుడు, బందారు రాజు, సత్తెమ్మ పేట యూత్ సభ్యులు సహాయ సహకారాలు అందించారు.

సదుపాయాలపై పరిశీలన

ప్రజాశక్తి-గొల్లప్రోలు

మండలంలోని కొడవలిలో కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం స్కూల్ డేటా వెరిఫికేషన్‌లో భాగంగా డిప్యూటీ కలెక్టర్ ఎవివి.సత్యనారాయణ, ఎంపిడిఒ కె.స్వప్న సదుపాయాలను పరిశీలించారు. అనంతరం భోజన సదుపాయాలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.

ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 128వ జయంతి వేడుకలను జిల్లాలోని పలుచోట్ల ఘనంగా నిర్వహించారు.

కాకినాడ స్థానిక ఆదిత్య డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో దేశభక్తి దినోత్సవాన్ని నిర్వహించినట్టు ఆదిత్య డిగ్రీ, పిజి కళాశాల అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ బిఇవిఎల్.నాయుడు తెలిపారు. ఆదిత్య డిగ్రీ కళాశాల, పీజీ కళాశాలలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి వైస్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, క్యాంపస్ ఇన్‌ఛార్జ్ మూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు తేజేశ్వరరావు, ఐ.గౌరీ ప్రియ, అధ్యాపకులు దివాకర రావు పాల్గొన్నారు.

కాకినాడ రూరల్ స్థానిక రమణయ్యపేట రామాలయం వద్ద ఐడిఎ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకినాడ ఐడిఎ కార్యదర్శి డాక్టర్ అడ్డాల సత్యనారాయణ మాట్లాడారు.

సామర్లకోట నేతాజీ ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలని జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత స్థానిక బచ్చు ఫౌండేషన్ మున్సిపల్ హైస్కూల్ హెచ్ఎం తోటకూర సాయి రామకృష్ణ పేర్కొన్నారు. నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. ఉపాధ్యాయులు వి.రాజు, జి.గోవిందు, డివిఆర్ఎస్.వల్లి, బి.శ్రీలక్ష్మి, జి.బేబీరాణి, పిఇఎస్.లక్ష్మి సుమ, శివ పాల్గొన్నారు.

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 113 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd), KAKINADA Branch, Represented by its Foreman /Branch Manager ...*Disputant*
AND
BOLLI SARASWATHI & OTHERS ....*Opponents*

OPP-1: BOLLU SARASWATHI, W/O. B.RAVI, HINDU, AGED 58 YEARS, R/O. D.NO: 1-253, CHEDIGA, INDRAPALEM, KAKINADA DIST.,

OPP-2: BOLLU RAVI, S/O. B.NARAYANAMURTHY, HINDU, AGED 62 YEARS, MULTI TASKING STAFF (RETIRED), HEAD POST OFFICE, KAKINADA., R/O. D.NO:1-253,CHEDIGA, INDRAPALEM, KAKINADA DIST.,

OPP-4: RACHAKONDA VEERA VENKATA NAGA KISHORE, S/O. R.NAGESWARA RAO, HINDU, AGED 44 YEARS, LAB TECHNICIAN, AREA HOSPITAL, AMALAPURAM, DR. BR.AMBEDKAR KONASEEMA DIST., R/O. D.NO: 1-3-44/3/4/20, VIDYUTH NAGAR, AMALAPURM, DR. BR.AMBEDKAR KONASEEMA DIST.,

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 9,745/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ, 2వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 07-02-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 07-02-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

IN THE COURT OF THE DEPUTY REGISTRAR OF CHITS/ ARBITRATOR, KAKINADA
A ACF NO : 100 of 2024

Between:
M/s Margadarsi Chit Fund Private Limited (Formerly known as Margadarsi Chit Fund Ltd) KAKINADA Branch, Represented by its Foreman / Branch Manager ...*Disputant*
AND
RAVULA MEHAR BABA & OTHERS ....*Opponents*

OPP-1: RAVULA MEHAR BABA, S/O. R.V.SURYA RAO, HINDU, AGED 46 YEARS, LIC AGENT, D.NO. 2-9-19, SAI NAGAR, RAMARAOPETA, PEDDAPURAM, KAKINADA DIST.,

OPP-4: ELUBANDI VEERABABU, S/O. E.V.RAMANA, HINDU, AGED 39 YEARS, PROP: M/S. SRI KARISHNA ENGINEERING WORKS, PEDDAPURAM, R/O. D.NO. 19-1-398, SUDHA COLONY, PEDDAPURAM, KAKINADA DIST.,

పై నెంబరు డిస్ప్యూట్‌లో డిస్ప్యూటెంట్ కంపెనీ వారికి రావలసిన బాకీ **రూ. 70,787/-** కొరకు దావా దాఖలు చేసియున్నారు. సదరు దావాలో 1వ మరియు 4వ అపోనెంట్స్ అయిన మీయొక్క హాజరు నిమిత్తం ది. 07-02-2025 తేదీకి వాయిదా అయి ఉన్నది. పై నెంబరు డిస్ప్యూట్లో మీకు ఆక్షేపణలు ఉన్న ఎడల ఆ రోజున అనగా **ది. 07-02-2025 ఉదయం గం॥ 11:00 ని॥లకు** డిప్యూటీ రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్, జిల్లా రిజిస్ట్రార్ ఆఫీస్, కాకినాడ వారి ఎదుట ప్రత్యక్షంగా గాని పరోక్షంగా గాని హాజరు కాగలరు. లేని ఎడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడును.

BY ORDERED OF DEPUTY REGISTRAR OF CHITS, KAKINADA

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. No. 1492/2024 in A.S.S.R. No. 7877/2024

Between:
Nune Chandravathi, W/o. Ramachandra Rao, Hindu, aged 58 years, Cultivation, R/o. D.No. 3-352, Spinning Mill Colony-2, Lalacheruvu, Rajanagaram Mandal, East Godavari District. ...*Appellant/ Plaintiff*
AND
Kodamanchili Siva Prasad and Others ...*Respondents/ Defendants*

3: Burri Lakshmi, W/o. late Nageswara Rao, Hindu, aged 85 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

4: Burri Sukumari, D/o. late Nageswara Rao, Hindu, aged 50 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

5: Burri Anasuya, D/o. late Nageswara Rao, Hindu, aged 50 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

6: Burri Santhi, D/o. late Nageswara Rao, Hindu, aged 46 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

7: Burri Syrya Kumari, W/o. late Satti Babu, Hindu, aged 55 years, R/o. C2, 3rd Floor, D.No. 18-11-7/8/45, Krishna Nagar, Rajamahendravaram, East Godavari District.

...*3, 4, 5, 6, 7 Respondents/ Defendants*

పై నెంబరు పిటిషన్‌లో 3, 4, 5, 6, 7 రెస్పాండెంట్లు/ డిఫెండెంట్లు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 31-01-2025 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటిషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు పిటిషన్‌ను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి 22-01-2025
దాసరి అమ్ములు
అడ్వకేట్, రాజమండ్రి

మహారాజశ్రీ పశ్చిమ గోదావరి జిల్లా నర్సాపురం సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
H.M.O.P. No. 149/2022

Between:
చర్రవూరి శ్రీ రామభద్ర దీక్షితులు ...పిటిషనర్/రెస్పాండెంట్
మరియు
చర్రవూరి వెంకట నాగ పద్మావతి ...రెస్పాండెంట్/పిటిషనర్

టు:
రెస్పాండెంట్: శ్రీమతి చర్రవూరి వెంకట నాగ పద్మావతి, భర్త: చర్రవూరి శ్రీ రామభద్ర దీక్షితులు, C/0 వీరవల్లిపాలెం, అయినవిల్లి మండలం, తూ॥గో॥జిల్లా.

పై నంబరు పిటిషన్ లో రెస్పాండెంటు అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపించిననూ మీరు అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున ఇందుమూలముగా మీకు తెలియజేయునది ఏమనగా పై నంబరు పిటిషన్ లో మీ హాజరు నిమిత్తం **ది. 30-01-2025 తేదీ** నాటికి వాయిదా అయి వున్నది. సదరు తేదీ నాడు మీరు స్వయంగా గాని, అడ్వకేట్ గారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట **ఉదయం 10:30 ని॥లకు** హాజరై సంజాయిషీ తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమున పిటిషన్ ను తీర్మానం చేయబడునని ఇందుమూలముగా మీకు తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

పోలిశెట్టి వెంకన్న నాయుడు
నరసాపురం ది. 22-01-2025
అడ్వకేట్, నరసాపురం
సెల్: 6300358646

మహారాజశ్రీ 6వ అదనపు జిల్లా జడ్జి, కాకినాడ వారి కోర్టులో
I.A. No. 194/2024
O.S. No. 21/2021

Between:
కర్రి వీర రాఘవేంద్రమ్మ & అదర్సు -పిటీషనర్సు/ *D3 to D6*
మరియు
ముమ్మిడి దుర్గరాజు & అనదర్ -రెస్పాండెంట్సు/వాది

రెస్పాండెంటు-2/ 1వ ప్రతివాది:
జట్టి సత్యవతి, W/o. (లేటు) త్రిమూర్తులు, 48 సం॥లు, డో.నెం. 1-5-45, కొండయ్యపాలెం, కాకినాడ.

పై నెంబరు దావాలో I.A. No. 194/2024 లో పిటీషనర్సు మీకు కోర్టు ద్వారా ఎన్ని పర్యాయములు నోటీసు పంపిననూ మీరు ఉద్దేశ్యపూర్వకంగా తీసుకొనకుండా తప్పించుకొనుచున్నారు. శ్రీ కోర్టు వారి పత్రికా ప్రకటన ద్వారా మీకు పై దావాలో I.A. No. 194/2024 నోటీసులు అమలు జరుపుటకు ఆర్డరు యిచ్చినందున, పై నంబరు పిటీషను **ది. 05-2-2025వ తేదీన** వాయిదా ఉన్నందున మీరు స్వయంగా గాని, లేదా మీ న్యాయవాది ద్వారా గాని సదరు తేదీన **ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియపరచుకొనని యెడల శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున సదరు పిటీషను విచారించి అవసరమైన ఆదేశాలను జారీ చేయుదురని ఈ నోటీసు ద్వారా మీకు తెలియచేయడమైనది.

డి.ఎల్.నరసింహారావు
ఎస్(డి) ఉమాదేవి
అడ్వకేట్సు, కాకినాడ
సెల్: 98484 0332